# A few Photographs on various events of the Department

**Two Day UGC Sponsored Seminar on Competency Mapping during 29-30th January, 2015.**
**innaguration of the seminar by lighting the lamp**





Dr. Gopala Sudarshanam, Organizing Secretary of the Seminar lighting the lamp along with other guests.




**Guests on the dias releasing the ISBN Volume of research papers presented in the seminar**




**Second UGC Sponsored Two Day Seminar on CBCs during, December 28-29th, 2016.**

**Two Day UGC Sponsored Seminar on CBCS-Releasing Souvenir& Prof. V Gopal Reddy delivered keynote address.**








**One Day State Level Workshop on CBCS on 5th July, 2016 with College UGC Funds**












**Organized District Level Commerce Fest during 2016-17 Academic Year**






**Prof. H. Venkateshwarlu and Prof. Usha Kiran Attended as Chief Guest and Guest of Honour respectively for the District Level commerce fest and presented awards &certificates to the winners of the various events.**

**Prof. B. Rajashekar, Dean School of Business Management University of Hyderabad delivered valedictory message in Second Seminar**



**Most Esteemed Commissioner of Collegiate Education Smt. Vani Prasad IAS Released the Second Seminar Brochure in the Department.**






**Professor V. Gopal Reddy former Vice Chancellor of Kakatiya University Arrived to Deliever Keynote Speech on the eve of Second Seminar of the Department.**



**Honorable Minister for Major Irrigation Government of Telangana Releasing Our Seminar Brochure along with other respected people.**

**Dr. D Balakishan of NALSAR University and Dr. E. Rambhaskar Raju of KDC-Warangal**











Dr P Ayodhya Reddy Convener Career Planning & Placement Cell of the College and Prof. Tekki Surayya of Andhra University have delivered a Talk for our Students on "Employment opportunities with Commerce Courses" for the A.Y:2015-16.




**Prof. T Satyanarayana chary of Telangana University delivered a Guest lecture.**

**Dr. Gopala Sudarshanam, HOD, attended as Resource Person to various National Level Seminars, Workshops and invited talks at Academic Staff Colleges across the State.**

















**Felicitations Received by the Faculty of the Department on Different occasions**





**Sri. N. Sreenu one of the faculty members of the Department and NCC officer of the College has been honored with an Army Rank and also conferred with lieutenant**











NATIONAL SEMINAR




A UGC Sponsored Two Day National Seminar on:








WELCOME TO
A UGC Sponsored Two Day National Seminar on:
"Implementation of Choice Based Credit System
(CBCS) in Higher Education Institutions"
During 28 - 29 December, 2016
WELCOME TO

## A few Press Clippings on various programs of the Department

### Enadu Press Clipping on UGC Sponsored Seminar on CBCS


సీబీసీఎస్ విధానం సవాళ్లు అధిగమిస్తే 'అజేయం..!'

సదస్సు ద్వారా గుర్తించిన ప్రధాన అంశాలు

నిరంతరం చదవాల్సిందే

విద్యా వ్యవస్థలో నవీనం

ముగిసిన జాతీయ సదస్సు

A UGC Sponsored Two Day National Seminar on: "Implementation of Choice Based Credit System (CBCS) in Higher Education Institutions"

సావనీర్ విడుదల చేస్తున్న దృశ్యం

సావనీర్

'తొలి' అవకాశం

నైపుణ్యాలు పెరుగుతాయి

ఎంపికలో జాగ్రత్తలు పాటించాలి


సీబీసీఎస్‌పై 'నమస్తే' కథనానికి..

యూజీసీ స్థాయిలో 'అరుదైన గౌరవం'

సిద్దిపేట డిగ్రీ కళాశాల ఆవిష్కరించిన సావనీర్

సావనీర్ పుస్తకం చివరిపేజీపై ప్రచురించిన 'నమస్తే' కథనం

విద్యావిధానంలో

సీబీసీఎస్ గొప్ప మార్పు

కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ వైస్ చాన్స్‌లర్ వి.గోపాల్‌రెడ్డి

Thu, 29 December 2016 epaper.namasthetelangaana.com/c/15697817

**Namaste Telangana Press Clipping on CBCS Seminar, organized by the Department**

8 నమస్తే తెలంగాణ సిద్దిపేట సోమవారం, 21 నవంబర్ 2016

# అరుదైన గౌరవం..!

















# ఊహకు సాంకేతికత జోడిస్తే అద్భుతాలు

**సిద్దిపేట:** ఊహలకు సాంకేతికత జోడిస్తే విద్యా, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో అద్భుతాలు సృష్టించవచ్చని ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయ హైదరాబాద్ ప్రాంతీయ కేంద్ర ఉప నిర్వాహకులు డాక్టరు కె.రమేశ్ అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్యశాస్త్ర విభాగం 'విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాల్లో దూరవిద్య కేంద్రాల పాత్ర' అనే అంశంపై అతిథి ఉపన్యాసం ఇచ్చారు. ఇందులో డాక్టరు రమేశ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఏ ఒక్క డిగ్రీని సాధిస్తేనో...ఏ ఒక్క అంశంలో పట్టు సాధిస్తే సరిపోదన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా సంప్రదాయ కోర్సులతో పాటు సాంకేతిక, ఆధునిక, వృత్తి విద్య కోర్సుల్లో పట్టు సాధించాలన్నారు. అలాంటి నైపుణ్యాలను ఇగ్నో దూరవిద్య ద్వారా అందిస్తోందన్నారు.



మాట్లాడుతున్న ఇగ్నో ప్రాంతీయ కేంద్ర ఉప నిర్వాహకులు డాక్టరు కె.రమేశ్

మరో అతిథిగా పాల్గొన్న సహాయక ప్రాంతీయ నిర్వాహకులు డాక్టరు బొల్ల రాజు మాట్లాడుతూ...ఇగ్నో 4700 సబ్జెక్టుల్లో కోర్సులు నిర్వహిస్తోందన్నారు. దాదాపు 3.5 మిలియన్ విద్యార్థులు వీటిల్లో విద్య అభ్యసిస్తున్నారని అన్నారు. ఇగ్నోలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన సబ్జెక్టు మెటీరియల్ ఇస్తున్నామన్నారు. ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రవికుమార్ మాట్లాడుతూ. ..కేరళ తదితర రాష్ట్రాల్లో తొంభై ఏళ్లకు పైబడిన వారు కూడా నిరంతర అధ్యయనం చేస్తారని తెలిపారు. వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి డాక్టరు గోపాల సుదర్శనం మాట్లాడుతూ.. అందుబాటులో ఉన్న సమాచార కేంద్రాలను సద్వినియోగం చేసుకోవడానికి విద్యార్థులు ప్రయత్నించాలన్నారు. భవిష్యతులో రాబోయే విపత్తులు, సవాళ్లకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాలలోఇగ్నో కేంద్రం ప్రాంతీయ అధ్యయన కేంద్రం ఏర్పాటుకు గల సదుపాయాలు, అవకాశాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో అధ్యాపకులు సంగమేశ్వర్, శ్రీను, హరిప్రసాద్, సరోజన, శైలజ, మహేశ్వరి, పూర్ణిమ పాల్గొన్నారు.

**Sakshi Paper clipping on One day State level Workshop on CBCS organized in the Department**

మెదక్ | బుధవారం | జూలై | 6 | 2016 సాక్షి

# నచ్చిన కోర్సు ఎంచుకోవాలి

- లక్ష్యం కోసం విద్యార్థులు శ్రమించాలి
- లయోలా అకాడమీ డీన్ రాజారెడ్డి





సమావేశానికి హాజరైన ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు , కార్యక్రమంలో మాట్లాడుతున్న లయోలా డీన్ రాజారెడ్డి

సిద్దిపేట టౌన్:

విద్యార్థులు తమకు నచ్చిన కోర్సును ఎంచుకొని, లక్ష్యాలను నిర్దేశించుకోవాలని.. తదనుగుణంగా చదవాలని లయోలా అకాడమీ డీన్ డాక్టర్ ఎ.రాజారెడ్డి సూచించారు. మంగళవారం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో(సీబీసీఎస్) చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్‌పై జిల్లా స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాజారెడ్డి మాట్లాడుతూ.. సీబీసీఎస్ సిస్టమ్ ద్వారా విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సు చదివే అవకాశం ఉంటుందన్నారు. కోర్ సబ్జెక్ట్, ఎలక్టివ్ సబ్జెక్ట్, ఇంటర్ డిసిప్లినరీ ద్వారా విద్యార్థులు విభిన్న విషయాల పరిజ్ఞానాన్ని పొందొచ్చన్నారు. ఈ విధానంలో కోర్స్ సెమిస్టర్ ద్వారా విద్యార్థులు తమకు తెలియని అంశాలను నేర్చుకునే అవకాశముంటుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యలో ఏకీకరణ అమలు చేస్తామన్నారు. కాలేజీ కామర్స్ విభాగాధిపతి డాక్టర్ గోపాల సుదర్శనం, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, అధ్యాపకులు రామాచారి, సంగమేశ్వర్, శ్రీను, యూజీసీ కో-ఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, దుర్గాప్రసాద్, పీడీ ప్రభుతో పాటు జిల్లాలోని ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాల్స్, 207 మంది లెక్చరర్లు పాల్గొన్నారు.

సాక్షి Wed, 06 July 2016
epaper.sakshi.com/c/11508526

**Press Clippings on seminars and workshops organized in the Department**

# నిర్మాణాత్మక పరిశోధనలు నిత్యం జరగాలి

- విశ్వవిద్యాలయాలు అభివృద్ధి వైపు చూడాలి
- కేంద్రీయ విశ్వవిద్యాలయ సీనియర్ వ్యాపార నిర్వాహణ శాస్త్ర ప్రొ.రాజశేఖర్




మాట్లాడుతున్న ప్రొఫెసర్ బి.రాజశేఖర్, సన్మానిస్తున్న సదస్సు నిర్వాహకులు

కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : ప్రపంచలోని ఏ మూలన కొత్త ఆలోచన వచ్చినా దేశంలోని ఉన్నత విద్యాలయాలు అందిపుచ్చుకోవాలని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ సీనియర్ వ్యాపార నిర్వహణ శాస్త్ర ప్రొఫెసర్ బి.రాజశేఖర్ అన్నారు. సిద్దిపేటలోని డిగ్రీ కళాశాలలో చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టంపై రెండు రోజులుగా జరుగుతున్న జాతీయ సదస్సులో గురువారం ఆయన పాల్గొని ముగింపు ఉపన్యాసం చేశారు. నేడున్న పరిస్థితుల నేపథ్యంలో ఉన్నత విద్యాలయాలు అభివృద్ధి వైపు చూడాలన్నారు.

ఈ క్రమం లో నిత్యం విద్యాసంస్థల్లో నిర్మాణాత్మకమైన పరిశోధనలు జరగాలని పేర్కొన్నారు. పరిశోధనా ఫలితాలను క్షేత్రస్థాయి చేర్చుతూ వచ్చే ఫలాలను విద్యాలయాలు, విద్యావ్యవస్థతో సంబంధం ఉన్న వ్యక్తుల ప్రయోజనాలకు ఉపయోగించాలని సూచించారు. తద్వారా విద్యా వ్యవస్థ పటిష్టత,అభివృద్ధికి మేలు జరుగుతుందని ప్రొఫెసర్ రాజశేఖర్ అన్నారు.

**6 శాతం విద్యార్థుల్లోనే ఉద్యోగ సామర్థ్యం**

చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టంతో విద్యార్థుల భవిష్యత్తుకు మేలు జరుగుతుందని ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. సిద్దిపేట సదస్సులో వివిధ కళాశాలల పరిశోధకులు, ప్రొఫెసర్లు సమర్పించిన పరిశోధనా పత్రాలతో విద్యార్థులకు, డిగ్రీ కళాశాల అభివృద్ధికి ఉపయుక్తంగా ఉంటాయన్నారు. సెమినార్ కార్యనిర్వాహక కార్యదర్శి, కళాశాల కామర్స్ విభాగాధిపతి డాక్టర్ గోపాల సుదర్శనం తన నివేదిక సమర్పిస్తూ.. 2 వేల ఏళ్ల క్రితం ప్రపంచ స్థూల ఉత్పత్తిలో మనదేశ వాటా 30 శాతం ఉంటే స్వతంత్రం వచ్చేనాటికి ఒక్క శాతానికి తగ్గిందని పేర్కొన్నారు. ఇప్పుడు కేవలం 3 నుంచి 6 శాతానికి చేరిందన్నారు. ఉన్నత పట్టాలు అందుకున్న విద్యార్థుల్లో కేవలం 6 శాతం మందికి మాత్రమే ఉద్యోగవకాశాలు పొందే సామర్థ్యాన్ని ఉన్నారని వివరించారు. మిగతా వారిని పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునేలా అన్నిరకాల సామర్థ్యాలు విద్యార్థులకు అందించేందుకు భారత ప్రభుత్వం యూజీసీ నేతృత్వంలో చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్‌కు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ విధానంలో విద్యార్థులను నిరంతరం మూల్యాంకనం చేయడంతో పట్టా చేతికందడంతోనే ఉద్యోగం లభిస్తుందన్నారు. ఈ సదస్సులో 300 వరకు పరిశోధకులు, ప్రొఫెసర్లు పాల్గొనగా 100 మంది పరిశోధనా పత్రాలు సమర్పించారు. ఈ పరిశోధనా పత్రాలత్లో విద్యార్థులకు గుణాత్మకమైన విద్య అందుతుందని డాక్టర్ గోపాల సుదర్శనం తెలిపారు. ముగింపు కార్యక్రమంలో వివిధ కళాశాలకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.

సిద్దిపేట Fri, 30 December 2016
epaper.namasthetelangaana.com//c/15729073

# అంతర్జాతీయ సదస్సుకు గోపాల సుదర్శనం



గోపాల సుదర్శనం

**సిద్దిపేట:** హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎడ్యుకేషన్ విభాగం వారు ఈ నెల 8,9 వ తేదీలలో నిర్వహిస్తున్న 'భవిష్యత్తు కోసం విద్య - సమస్యలు సవాళ్లు' అనే అంతర్జాతీయ సదస్సుకు రిసోర్స్ పర్సన్‌గా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ విభాగ అధిపతి డాక్టర్ గోపాల సుదర్శనం హాజరవుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు విశ్వ విద్యాలయం వారి నుంచి ఆహ్వానం అందిందని తెలిపారు. డాక్టర్ సుదర్శనం ఉన్నత విద్యలో వస్తున్న సంస్కరణలపై నిత్యం చేస్తున్న గుణాత్మక పరిశోధనలు వారికి ఈ అవకాశాన్ని కల్పించాయని తెలిపారు. ఈసందర్భంగా డాక్టర్ గోపాల సుదర్శనం మాట్లాడుతూ ఉస్మానియా విశ్వ విద్యాలయం వారు శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న సమయంలో విశ్వవిద్యాలయంలో ఎడ్యుకేషన్ విభాగం అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేసిందని తెలిపారు. తాను రాసిన కామర్స్ విద్యా బోధనలో వాడుతున్న ఆధునిక పద్ధతులు- విద్యార్థుల, అధ్యాపకుల సంతృప్తిస్థాయిలు అనే పరిశోధన పత్రాన్ని ఈ సదస్సులో సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ అంతర్జాతీయ సదస్సుకు 15 విదేశాలతో పాటు మన దేశంలోని పలు విశ్వవిద్యాలయాల ఆచార్యులు, అధ్యాపకులు హాజరవుతున్నారని తెలిపారు.




# డిగ్రీ కళాశాలలో ఎంటర్ప్యూనర్షిప్ డెవలప్మెంట్ సెల్ ప్రారంభం



కానుక సిద్దిపేట ఆగస్ట్ 24: మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సిద్దిపేటలో సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కేరళ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెచ్.వెంకటేశ్వర్లు డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ఎంటర్ప్యూనర్షిప్ డెవలప్మెంట్ సెల్'ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 'కళాశాల పూర్వ విద్యార్థిగా గర్వంగా ఉందని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల,సిద్దిపేటలో చదవడం వల్లనే,ప్రభుత్వం అందించిన విద్య వల్లనే తాను ప్రస్తుతం ఈ స్థాయిలో ఉన్నానని,విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధి ద్వారా కళాశాల అభివృద్ధి సాధ్యం అవుతుందని అధ్యాపకులు ఆ దిశగా కృషి చేయాలని, మెంటర్ మెంటింగ్ విధానాన్ని కళాశాలలో పూర్తి స్థాయిలో అమలు చేయాలని ప్రిన్సిపాల్ కి సూచించారు,విద్యార్థులు నిత్యం గ్రంథాలయ వనరులను వినియోగించుకోవాలని,ప్రస్తుత కాలంలో బోధన మరియు అభ్యాసంలో సాంకేతిక పరికరాల వినియోగం పెంచాలని,కళాశాల తరపున నిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి సుసాధ్యం అవుతుందని తెలిపారు.'కార్యక్రమంలో భాగంగా కామర్స్ మరియు మేనేజ్మెంట్ విద్యార్థులకు నైపుణ్య,శిక్షణలు ఇప్పించడం కొరకు డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల,సిద్దిపేట మరియు విశ్వనాథ్ ప్రాజెక్ట్ లిమిటెడ్, హైదరాబాద్ సంస్థల మధ్య ఒప్పందం(ఎం.ఓ.యూ)జరిగిందని ఈ సందర్భంగా సంస్థ సీఈఓ కె.శివకుమార్ మాట్లాడుతూ 'కళాశాల పూర్వ విద్యార్థిగా తాను కళాశాలకు ఎం.ఓ.యూ ఇవ్వడం గర్వంగా ఉందని,విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి కొరకు కళాశాలకు ఎల్లవేళలా తన సహకారం ఉంటుందని'అన్నారు. ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగాధిపతి డా.గోపాల సుదర్శనం మాట్లాడుతూ 'విద్యార్థులకు విద్యా,ఉద్యోగ అవకాశాలు పెంపొందించడం కోసం కామర్స్ విభాగం తరపున అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా కళాశాలలో 'ఎంటర్ప్యూనర్షిప్ డెవలప్మెంట్ సెల్' ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాగా విపిఎల్ సంస్థతో చేసుకున్న ఒప్పందం ద్వారా విద్యార్థులకు కామర్స్ మరియు బిసినెస్ మేనేజ్మెంట్ లో అప్రెంటిస్ గా స్టైఫండ్ ఇప్పిస్తూ శిక్షణ ఇవ్వడటానికి,క్షేత్ర పర్యటన చేయడానికి,విద్యార్థులు వివిధ ప్రాజెక్ట్ వర్క్ చేయడానికి అదేవిధంగా ఆడిటింగ్,అకౌంటింగ్ వంటి పలు అంశాలలో నైపుణ్యాలను పెంపొంచుకునే అవకాశం కలిగిందని'తెలిపారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలు విద్యార్థుల భవితను తీర్చిదిద్దుతాయనడానికి నిదర్శనంగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత సిద్దిపేట జిల్లా ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రామస్వామిని సన్మానించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.హెచ్.ప్రసాద్ అధ్యక్షుడిగా,డా.గోపాల సుదర్శనం సమన్వయకర్తగా వ్యవహరించగా అధ్యాపకులు డా.పి.అయోధ్య రెడ్డి,డా.ఏ.బాలచంద్రం, డా.రాజు,డా.కె.భవాని,డా.పి.పల్లవి,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# Manasumecche Kathalu Book Realeasing Ceremony




## సాహిత్యంతో సామాజిక విలువల పెంపు



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

సిద్దిపేటఎడ్యుకేషన్: విద్యార్థులకు నైతిక, సామాజిక విలువలు సాహిత్యం ద్వారా అలవడుతాయని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు డాక్టర్ గోపాలసుదర్శనం సంకలనం చేసిన 'మనస్సుమెచ్చే' కథల పుస్తకాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ఉపన్యాసకులు డాక్టర్ చెప్పెల హరినాథశర్మ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమస్త జీవరాశుల్లో.. మాట్లాడడం, ఆలోచించడం కేవలం మానవులకు మాత్రమే సాధ్యమని అందుకు సాహిత్యం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన గజ్వేల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సిద్దిపేట కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ ప్రసాద్ మాట్లాడుతూ గతంలో గోపాలసుదర్శనం అంతర్జాతీయ ప్రామాణికంగా పది పుస్తకాలు రాశారన్నారు. ప్రత్యేక అతిథి సీహెచ్ శ్రీనివాస్, సంకలన కర్త సుదర్శనం మాట్లాడుతూ నిత్యజీవితంలో డబ్బుతో పాటు మానువుల మధ్య అనురాగాన్ని తెలిపే 'గంటకు ఐదు వందలు' అనే కథ ఎంతగానో అకట్టుకుందన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హుస్సేన్, ఉపన్యాసకులు అయోధ్యరెడ్డి, భవాని, మధుసూధన్, పల్లవి, శ్యామ్‌సుందర్, బాలచంద్రం, రాజు, వెంకట్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, శైలజ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# మనసు మెచ్చే కథలు' - పుస్తక ఆవిష్కరణ




కానుక సిద్దిపేట మార్చి 05: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల,సిద్దిపేటలో శుక్రవారం వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి డా.గోపాల సుదర్శనం సంకలనం చేసిన 'మనసు మెచ్చే కథలు' పుస్తకాన్ని ముఖ్య అతిథిగా డా.చెప్పల హరినాథశర్మ ఆవిష్కరించి గౌరవ అతిథిగా విచ్చేసిన డా.ఎ.శ్రీనివాస్ రెడ్డికి మొదటి పుస్తకాన్ని అందజేశారు.ముఖ్య అతిథి డా.చెప్పల హరినాథశర్మ,విశ్రాంత తెలుగు అధ్యాపకులు,ప్రముఖ సాహితి పరిశోధకులు,విజయ దుర్గా సహిత సంతాన మల్లిఖార్జున స్వామి మర్పడగ దేవి ఉపాసకులు మాట్లాడుతూ 'సమస్త జీవరాశుల్లో మాట్లాడే ,ఆలోచించే శక్తి కేవలం మానవుడికి మాత్రమే ఉన్నదని,తనలోని భావాలను సాహిత్యం ద్వారానే సమాజానికి అందించే అవకాశం ఉన్నదనీ,ఆధునిక కాలంలో పాఠకుని తొందరగా ఆకట్టుకునేది కథా ప్రక్రియ అంటూ, డా.గోపాల సుదర్శనం వివిధ పత్రికలు, మ్యాగజైన్లు,వెబ్సైట్లు, సామాజిక మాధ్యమాల్లో బహుళ ప్రచారమైన సామాజిక స్పృహ కలిగిన వంద కథలతో సంకలనం చేయబడ్డ పుస్తకం 'మనసు మెచ్చే కథలు' అని,పుస్తకంలోని కథల గురించి వివరిస్తూ మానవ జీవితంలో అనుభవంలోకి వచ్చే సంఘటనలతో,అనుభూతి కలిగించే కథలతో పాటు మనసుకు నచ్చే,మెచ్చే,గుచ్చే కథలు ఉన్నాయని,ఈ కథలను ప్రతీ ఒక్కరమూ చదివి అవసరం ఉన్నప్పుడు ఈ కథలను చర్చించుకుంటే అందులో నుండి అనేక రకాల నీతిని ప్రస్తుత, తరువాతి తరం వారికి అందించగల్గిన వారము అవుతామని' అన్నారు. గౌరవ అతిథి డా.ఎ.శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్,ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల,గజ్వేల్ మాట్లాడుతూ 'గతంలో డా.గోపాల సుదర్శనం అంతర్జాతీయ ప్రామాణిక పుస్తక సంఖ్యతో తో పది పుస్తకాలు రాసి ఉన్నారనీ జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో అనేక పరిశోధన పత్రాలను సమర్పించి,పలు విశ్వవిద్యాల యాలకు, కళాశాలలకు రిసోర్స్ పర్సన్ గా వెళ్ళి ఉన్నారనీ, ఉన్నత విద్యా రంగంలో ఆయన కృషి శ్లాఘనీయమని,ఈ పుస్తకంలోని కథలన్నీమన నిత్య జీవితంలోని అనేక సంఘటనలను ఆధారంగా వ్రాయబడినందున,మనసుకు హత్తుకునేల ఉన్నాయని'అన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.హెచ్.ప్రసాద్ మాట్లాడుతూ 'మానవ సంబంధాలలో స్నేహం ఆప్యాయత, ఆత్మీయ పలకరింపులు పోషించే పాత్రలతో ఉన్న అనేక కథలు కలిగిన ఈ పుస్తకం ప్రతీ ఒక్కరికీ ప్రేరణగా ఈ సంకలనాన్ని తీసుకొచ్చారనీ,ఇలాంటి ఆవిష్కరణలు కళాశాలకి మంచి గుర్తింపును అందించేవిగా ఉంటాయని సంకల నకర్త డా.గోపాల సుదర్శనమును అభినందించారు.'పుస్తక సంకలన కర్త డా. గోపాల సుదర్శనం మాట్లాడుతూ 'పిల్లల భౌతిక,మానసిక మరియు ఆధ్యాత్మిక ఎదుగుదలలో తల్లిదండ్రుల,గురువుల మరియు విద్యాలయాల పాత్రను చక్కగా వివరించే కథలతో పాటు విద్యార్థులకు నైతిక సామాజిక విలువలను నేర్పేందుకు దోహదపడే మంచి కథలు అనుభవాల సారాంశంతో తేలికైన భాషతో సంకలనం చేశానని అన్నారు.

ప్రత్యేక అతిథి డా.చిలుముల శ్రీనివాస్, ఎం.పి.ఓ, రాయిపోలు మాట్లాడుతూ'నిత్య జీవితంలో డబ్బుతో పాటు మానవుల మధ్య ఆప్యాయత,అనురాగం కూడా అవసరమని అందుకు సంబంధించిన 'గంటకు ఐదు వందల' కథను వివరిం చారు.'ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.కె.హు స్సేన్,డా. అయోధ్య రెడ్డి,డా.భవానీ,సలీం పాషా మల్లేశం,మహేందర్ మహేందర్ రెడ్డి,కళాశాల అధ్యాపకులు మరియు విధ్యార్థులు పాల్గొన్నారు.



# Research Book Releasing Ceremony







## గుణాత్మక పరిశోధనతో అభివృద్ధికి పునాదులు


సిద్దిపేట టౌన్, న్యూస్‌టుడే: గుణాత్మక పరిశోధనలు నాణ్యమైన నడవడిక, అభివృద్ధికి పటిష్ఠ పునాదులు వేస్తాయని ఆచార్య వై.మంజునాథ్ అన్నారు. సిద్దిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి డా.గోపాల సుదర్శనం సంపాదకీయంలో వెలువడిన సమకాలీన సవాళ్ల అధ్యయనంలో బహుళ విభాగ పరిశోధకుల నూతన భావనలు - కొవిడ్ తరుణంలో నూతన ఆలోచనలు' అంశంపై రూపొందించిన పుస్తకాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ఉన్నత విద్యా సంస్థల్లో పని చేసే ఆచార్యులు సమాజంలో వస్తున్న మార్పులు, ప్రభుత్వ పథకాలు, విధానాలు అధ్యయనం చేయాలన్నారు. ప్రిన్సిపల్ ప్రసాద్ మాట్లాడుతూ.. పరిశోధనా గ్రంథంలో కళాశాలకు చెందిన సుమారు 25 మంది పత్రాలు రాయడం అభినందనీయమన్నారు. వైస్ ప్రిన్సిపల్ హుస్సేన్, ఐక్యూఏసీ సమన్వయకర్త మధుసూదన్, అధ్యాపకులు డా.అయోధ్యరెడ్డి, భవాని మాట్లాడారు. డా.గోపాల సుదర్శనం మాట్లాడుతూ.. ఇటీవల కరోనాతో మరణించిన 'ఈనాడు' విలేకరి, కళాశాల పూర్వ విద్యార్థి చింతా నాగరాజుకు ఈ పుస్తకాన్ని అంకితం ఇస్తున్నట్లు తెలిపారు.

● కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఆన్‌లైన్ విధానంలో 'విస్తృత ఉపన్యాసం' నిర్వహించారు. ద్రవ్యోల్బణం - ప్రభావాలు, కారణాలు, నివారణ చర్యలు, భారత ఆర్థిక వ్యవస్థ - ప్రస్తుత పరిస్థితులపై ప్రభావంపై గుంటూరు జిల్లా రేపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ మల్లికార్జున్ మాట్లాడారు. కళాశాలలోని బీఏ అర్థశాస్త్రానికి చెందిన 85 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణలో ప్రిన్సిపల్, అధ్యాపకులు

Date : 29/04/2021 EditionName : TELANGANA( SIDDIPET ) PageNo : 01




GOVERNMENT DEGREE COLLEGE FOR WOMEN
SIDDIPET TELANGANA
DATE : 26-02-2021
EXIT MEET
Dr. Kailash Chandra Sharma
Vice Chancellor (Chairperson)
Dr. Mandeep Kaur Professor
(Member Co-ordinator)
Dr. Kiran Dammani Principal
(Member)


GOVERNMENT DEGREE COLLEGE FOR WOMEN
SIDDIPET TELANGANA
DATE : 26-02-2021
EXIT MEET
Dr. Kailash Chandra Sharma
Vice Chancellor (Chairperson)
Dr. Mandeep Kaur Professor

**Dr. Gopala Sudarshanam has Attended as the CCE nominee for NAAC Exit meeting of GDC for Women Siddipet on 26-02-2021.**

## An Interactive session with the Honourable Vice Chancellor of Central University of Kerala and other Pride Alumni Sri. K. ShivaKumar







GOVT. DEGREE COLLEGE, SIDDIPET
CONFERENCE HALL
GOVERNMENT DEGREE COLLEGE
SIDDIPET
Prof. H. Venkateshwarlu
Ph.D; M.Phil; M.Com.
Vice Chancellor- CU of Kerala
Dr. Ch. Prasad
M.A; M.Phil;Ph.D.
Principal
Sri. K. Shivakumar
M.Com; FCA.
CEO- VPL-Hyd.
Dr. P. Ayodhya Reddy

# 'చదువుతోనే బంగారు భవిష్యత్తు'

సిద్దిపేట టౌన్, ఆగస్టు 24: విద్యతోనే బంగారు భవిష్యత్తు లభిస్తుందని, తాను ఈ స్థాయికి ఎదగడానికి విద్యనే కారణమని కేరళ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ హెచ్.వెంకటేశ్వర్లు అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన డెవలప్‌మెంట్ సెల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యార్థిగా తాను గర్వపడుతున్నానని, డిగ్రీ కళాశాలలో చదవడంతోనే తాను ఈస్థాయికి చేరుకున్నానని చెప్పారు. విద్యార్థులు నిత్యం గ్రంథాలయ వనరులు వినియోగించుకోవాలన్నారు. ప్రస్తుత కాలంలో బోధన, అభ్యాసంలో టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని సూచించారు. అవగాహన కార్యక్రమాలతోనే విద్యార్థుల్లో సమగ్రాభివృద్ధి సాధ్యమన్నారు. అనంతరం సంస్థ సీఈవో శివకుమార్ మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యార్థిగా ఎంవోయూను ఇవ్వడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం ఎల్లవేళలా తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు. విద్య, ఉద్యోగ అవకాశాలు పెంపొందించడానికి కళాశాల కామర్స్ విభాగం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అధ్యాపకులు గోపాల సుదర్శనం తెలిపారు. అంతకుముందు కామర్స్ మేనేజ్‌మెంట్ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇప్పించుటకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, విశ్వనాథ్ ప్రాజెక్టు లిమిటెడ్ హైదరాబాద్ సంస్థల మధ్య ఎంవోయూ ఒప్పందం కుదుర్చుకున్నారు. అనంతరం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత రామస్వామిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.సీహెచ్ ప్రసాద్, అధ్యాపకులు గోపాల సుదర్శనం, అయోధ్యరెడ్డి, బాలచంద్రం, రాజు, భవానీ, పల్లవి, సుందర్, మల్లేశం, నిర్మలాకుమారి, సురేందర్, ప్రభాకర్, శ్రీనివాస్, నవత, ప్రమీల పాల్గొన్నారు.



సంస్థతో ఎంవోయూ ఒప్పంద పత్రాన్ని కుదుర్చుకుంటున్న అధ్యాపకులు

# విద్యార్థుల నైపుణ్యంతో కళాశాల సమగ్రాభివృద్ధి

సిద్ధిపేట టౌన్, న్యూస్‌టుడే: విద్యార్థుల నైపుణ్యంతోనే కళాశాల అభివృద్ధి సాధ్యమని, ఈ దిశగా అధ్యాపకులు కృషి చేయాలని కేరళ కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ హెచ్. వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో వ్యవస్థాపక అభివృద్ధి విభాగాన్ని (ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్) ప్రారంభించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు కళాశాల కామర్స్ విభాగం, హైదరాబాద్‌కు చెందిన విశ్వనాథ్ ప్రాజెక్టు సంస్థ మధ్య ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. కళాశాల పూర్వ విద్యార్థిగా ఈ విభాగాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఇక్కడి వనరులను వినియోగించుకోవాలన్నారు. కళాశాల పూర్వ విద్యార్థి, విశ్వనాథ్ ప్రాజెక్టు సంస్థ సీఈవో శివకుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ఎల్లవేళలా సహకారం అందిస్తామన్నారు. కళాశాల కామర్స్ విభాగాధిపతి డా. గోపాలసుదర్శనం మాట్లాడుతూ.. విద్యార్థులకు కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో అప్రెంటీస్‌గా స్టైపండ్‌తో పాటు తర్ఫీదు ఇస్తామన్నారు. అనంతరం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికైన ఇందిరానగర్ జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రామస్వామిని సత్కరించారు. ప్రిన్సిపల్ డా. ప్రసాద్, సహాయ ఆచార్యులు, అధ్యాపకులు అయోధ్యరెడ్డి, బాలచంద్రం, రాజు, భవాని, పల్లవి, శ్యాంసుందర్, మల్లేశం, నిర్మలకుమారి, తదితరులు ఉన్నారు.



ప్రసంగిస్తున్న హెచ్.వెంకటేశ్వర్లు

**Welcome Flexi on the Dias in the Auditorium**







**Techincal Session Flexi in the Conference Hall**

**Innaguaral Session on 11-11-2021 at 10.30 AM in the Auditorium**




**Photographs**

**Hand Book of the Department for the Academic Year 2021-22 Released**

**Dr. Ch. Prasad, Principal and Chairperson of the workshop delivering Presidential Remarks/Message**






**Dr. Gopala Sudarshanam, Assistant Professor of Commerce and workshop Convener presenting his Message.**




**Other Guests of Honour delivering their messages during inaugural Session**






**Chief Guest and Keynote Speaker of the Inaguaral Session Prof V. Usha Kiran, Honoaray Director ICSSR-SRC Hyderabad Message**










**Other Guest of Honour Dr. Patrick Anthony Speaking**

## Felicitation to Inaugural Session Guests










WELCOME TO
TWO-DAY WORKSHOP ON
" SOCIAL SCIENCE RESEARCH METHODOLOGY WITH SPECIAL REFERENCE TO COMMERCE "
ON 11th and 12th of November, 2021
Sponsored by:


WELCOME TO
TWO-DAY WORKSHOP ON
ON 11th and 12th of November, 2021
Sponsored by:


WELCOME TO
TWO-DAY WORKSHOP ON
" SOCIAL SCIENCE RESEARCH METHODOLOGY WITH SPECIAL REFERENCE TO COMMERCE "
ON 11th and 12th of November, 2021
Sponsored by:


WELCOME TO
TWO-DAY WORKSHOP ON
" SOCIAL SCIENCE RESEARCH METHODOLOGY WITH SPECIAL REFERENCE
COMMERCE "
ON 11th and 12th of November, 2021
Sponsored by:
INDIAN COUNCIL OF SOCIAL SCIENCE RESEARCH- SOUTHERN REGIONAL C
SRC) - HYD
TECHNICAL
SPEAKERS


WELCOME TO
TWO-DAY WORKSHOP ON
" SOCIAL SCIENCE RESEARCH METHODOLOGY WITH SPECIAL REFERENCE TO
MMERCE "
ON 11th and 12th of November, 2021
Sponsored by:
INDIAN COUNCIL OF SOCIAL SCIENCE RESEARCH- SOUTHERN REGIONAL CEN
SRC) - HYD
TECHNICAL S
SPEAKERS


WELCOME TO
TWO-DAY WORKSHOP ON
" SOCIAL SCIENCE RESEARCH METHODOLOGY WITH SPECIAL REFERENCE TO COMMERCE "
ON 11th and 12th of November, 2021
Sponsored by:
INDIAN COUNCIL OF SOCIAL SCIENCE RESEARCH- SOUTHERN REGIONAL CENTRE (ICSSR-SRC) - HYD
TECHNICAL
S SPEAKERS

# Technical Session-1: Photographs















# Technical Session-2: Photographs












# Technical Session-3: Photographs











# Technical Session-4: Photographs









# Technical Session-5: Photographs












# Valedictory Session Photographs







WELCOME TO
TWO-DAY WORKSHOP ON
" SOCIAL SCIENCE RESEARCH METHODOLOGY WITH SPECIAL REFERENCE TO COMMERCE "
TECHNICAL SESSION
Organized By:
Guest of Honour
Guest of Honour
Keynote Speaker
Workshop Convener
Dr. Ch. Prasad
Dr. K. Hussain
Guest of Honour
Dr. RAJU GUGULOTHU
GUEST OF HONOUR


WELCOME TO
TWO-DAY WORKSHOP ON


WELCOME TO
TWO-DAY WORKSHOP ON
" SOCIAL SCIENCE RESEARCH METHODOLOGY WITH SPECIAL REFERENCE TO COMMERCE "
TECHNICAL SESSION
Organized By:


WELCOME TO
TWO-DAY WORKSHOP ON


WELCOME TO
TWO-DAY WORKSHOP ON
Indian Council of Social Science Research
" SOCIAL SCIENCE RESEARCH METHODOLOGY WITH SPECIAL REFERENCE TO COMMERCE "
ON 11th and 12th of November, 2021
Sri. M. Shyam Sunder
Guest of Honour
Prof. B. Shiva Reddy
Keynote Speaker
Dr. GOPALA SUDARSHANAM
Workshop Convenor
Dr. Ch. Prasad
Workshop Chairperson

# First Day Press Clippings of Workshop

జిల్లా వార్తలు
నమస్తే తెలంగాణ

## ప్రభుత్వ పథకాలపై పరిశోధన జరుపాలి

- ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ రీసెర్చ్ డైరెక్టర్ ఉషాకిరణ్
- సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ స్థాయి కార్యశాల



జాతీయ సదస్సులో బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న ఐసీఎస్ఎస్ఆర్ డైరెక్టర్ ఉషాకిరణ్

సిద్దిపేట టౌన్, నవంబర్ 11 : ప్రభుత్వ పథకాలపై పరిశోధన చేయడం ద్వారా ప్రజలకు, ప్రభుత్వానికి మేలు చేసిన వారమవుతామని, ఒక చిన్న ఆలోచన ద్వారా శాస్త్రీయ విధానంలో ఉత్తమ పరిశోధన చేయవచ్చని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ రీసెర్చ్ డైరెక్టర్ ఉషాకిరణ్ అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ రీసెర్చ్ వారి ఆధ్వర్యంలో సామాజిక, వాణిజ్య శాస్త్రాల్లో అవలంబిస్తున్న పరిశోధన పద్ధతులు అనే అంశంపై గురువారం జాతీయస్థాయి కార్యశాల జరిగింది. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సమస్యను ఎవరైన గుర్తిస్తారు కానీ పరిష్కారం కనుక్కోవడం గొప్ప విషయమని, అది కేవలం పరిశోధన ద్వారా సాధ్యమవుతున్నదన్నారు. ప్రస్తుత కాలంలో వివిధ రంగాలపై పరిశోధన చేయాల్సిన ఆవశ్యకత ఉందని, యూజీసీ ప్రకారం ఉన్నత విద్యలో బోధించాలంటే పీహెచ్‌డీ తప్పనిసరి కానున్నదన్నారు. డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన పత్రాలను ప్రచురించడం అభినందనీయమన్నారు. అంతకుముందు కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం రూపొందించిన స్టూడెంట్ హ్యాండ్ బుక్‌ను విడుదల చేశారు. 2 రోజుల పాటు కార్యశాల కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ ప్రసాద్ అన్నారు. సిద్దిపేట డిగ్రీ కళాశాల తెలంగాణ రాష్ట్రంలోనే న్యాక్‌లో ప్రథమస్థానంలో ఉందన్నారు. కళాశాల అధ్యాపకులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సదస్సులు, కార్యశాలలు నిర్వహించడం కళాశాలకే గర్వకారణమన్నారు. కార్యక్రమంలో కార్యశాల కన్వీనర్ గోపాల సుదర్శనం, డాక్టర్ కే హుస్సేన్, రాజు, మధుసూదన్, అయోధ్యరెడ్డి, వివిధ డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పరిశోధనల ద్వారానే సమస్య పరిష్కారం

### ఐసీఎస్ఎస్ఆర్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.ఉషాకిరణ్

నవ తెలంగాణ - సిద్దిపేట

సమస్యను ఎవరైనా గుర్తిస్తారని, దాని పరిష్కారాన్ని కనుక్కోవడం గొప్ప విషయమని, అది కేవలం పరిశోధనల ద్వారానే సాధ్యం అవుతుందని ఐసీఎస్ఎస్ఆర్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.ఉషాకిరణ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ అండ్ బిసినెస్ మెనెజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్(ఐసీఎస్ఎస్ఆర్) సహకారంతో 'సోషల్ సైన్స్ రీసెర్చ్ మెథడాలజీ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు కామర్స్'అనే అంశంపై రెండు రోజుల కార్యశాలలో భాగంగా మొదటి రోజు ప్రారంభ సమావేశం కళాశాలలోని ఆడిటోరియంలో నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీ హెచ్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్(ఐసీఎస్ఎస్ఆర్) ఇలాంటి పరిశోధనలు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యశాలకు సహకారాన్ని అందించిందన్నారు. నేటి తరం విద్యార్థులు, అధ్యాపకులు సామాజిక సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారం చూపే దిశగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలపై పరిశోధనలు చేయడం ద్వారా ప్రజలకు, ప్రభుత్వాలకు మేలు చేసినవారవుతారని అన్నారు. ఒక చిన్న ఆలోచన ద్వారా శాస్త్రీయ విధానంలో ఉత్తమ పరిశోధన చేయొచ్చన్నారు. కరోనా నేపథ్యంలో వివిధ రంగాలపై పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. యూజీసీ ప్రకారం త్వరలో ఉన్నత విద్యలో బోధించాలంటే



పీహెచ్‌డీ తప్పనిసరి చేయనున్నారని చెప్పారు. ఈ కళాశాలలో అధ్యాపకులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ పరిశోధన పత్రాలను ప్రచురించడం అభినందనీయ మన్నారు. భవిష్యత్తు అంతా మల్టీ డిసిప్లినరీదే అని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ డా.ప్యాట్రిక్ ఆంటోనీ ఇంట్రడక్షన్ టు రీసెర్చ్ మేథడాలజీ అనే అంశంపై మాట్లాడారు. అప్లికేషను ఆఫ్ టూల్స్ ఫర్ డేటా అనాలసిస్' అనే అంశంపై గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ మైక్రోబయాలజీ డా.ఎస్.హరికష్ణ మాట్లాడారు. అంతరం కామర్స్ అండ్ బిసినెస్ మెనేజ్మెంట్ విభాగం వారు రూపొందించిన స్టూడెంట్ హ్యాండ్ బుక్ ని విడుదల చేసారు. కార్యక్రమంలో కామర్స్ అండ్ బిసినెస్ మెనేజ్మెంట్ విభాగాధిపతి డా.గోపాల సుదర్శనం, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది డా.జీ. రాజు, డా.కె.హుస్సేన్, డా.సి.హెచ్.మధుసూదన్, డా.పి.అయోధ్య రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# వివిధ రంగాల్లో పరిశోధనలు అవశ్యం

## కార్యశాలలో ఐసీఎస్ఎస్ఆర్ సంచాలకురాలు ఉషాకిరణ్



**కరదీపికల ఆవిష్కరణలో ఉషాకిరణ్, ఆచార్యులు, ప్రతినిధులు**

**సిద్ధిపేట టౌన్, న్యూస్‌టుడే:** సమస్యను గుర్తించడం సులువని, పరిష్కారం కనుగొనడం గొప్ప విషయమని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐసీఎస్ఎస్ఆర్) దక్షిణ భారత ప్రాంతీయ కేంద్రం సంచాలకురాలు ప్రొఫెసర్ ఉషాకిరణ్ అన్నారు. కరోనా నేపథ్యంలో వివిధ రంగాలపై పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందని, యూజీసీ (యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్) ప్రకారం త్వరలో ఉన్నత విద్య బోధించాలంటే పీహెచ్‌డీ తప్పనిసరి కానుందని అన్నారు. సిద్ధిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ - బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఐసీఎస్ఎస్ఆర్ సహకారంతో 'సామాజిక, వాణిజ్యశాస్త్రాల పరిశోధనా పద్ధతులు - అవలంబించే విధానాలు' అంశంపై రెండు రోజుల పాటు కార్యశాల చేపట్టారు. తొలి రోజు గురువారం నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల, వాణిజ్యశాస్త్ర విభాగానికి సంబంధించిన పూర్తి సమాచారంతో కూడిన విద్యార్థి కరదీపికను విడుదల చేశారు. ఈ సందర్భంగా హాజరైన ఆమె మాట్లాడుతూ.. పరిశోధనల ద్వారా సమస్యలకు పరిష్కారం చూపవచ్చన్నారు. స్థానిక కళాశాల అధ్యాపకులు పరిశోధన పత్రాలను ప్రచురిస్తున్న తీరు అభినందనీయమన్నారు. ఓయూ వాణిజ్యశాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. ప్యాట్రిక్ ఆంథోని మాట్లాడుతూ.. ఇతరులు గమనించని అంశాలను గుర్తించి ఆలోచించాలని, పరిష్కారానికి వెతకడమే పరిశోధన అని అన్నారు. గజ్వేల్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ హరికృష్ణ మాట్లాడారు. సిద్ధిపేట కళాశాల ప్రిన్సిపల్ డా. ప్రసాద్, విభాగాధిపతి డా. గోపాల సుదర్శనం మాట్లాడుతూ.. అధ్యాపకుల స్ఫూర్తితో విద్యార్థులు పరిశోధనల వైపు ముందడుగు వేయాలన్నారు. కో కన్వీనర్ రాజు, వివిధ విభాగాల ప్రతినిధులు హుస్సేన్, మధుసూదన్, అయోధ్యరెడ్డి, రాష్ట్రంలోని వివిధ డిగ్రీ కళాశాలలకు చెందిన 50 మందికి పైగా అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.


**బిజినెస్ అడ్వైజర్‌గా చేరండి**

ఇండియా వ్యాప్తంగా 28సంవత్సరాలుగా దాదాపుగా 3 లక్షల మంది [illegible] అభిమానంతో వ్యాపారం చేస్తున్న కంపెనీలో బిజినెస్ అడ్వైజర్లుగా నెలకు రూ. 20వేల నుండి 50 వేల వరకు కమీషన్ తీసుకునే [illegible] ప్లాన్ కలదు. [illegible] అభ్యర్థులు, ఉత్సాహవంతులు, నిరుద్యోగులు, [illegible] అవకాశం కలదు.

[illegible]

**తేది: 14-11-2021 ఆదివారం రోజు**
**ఉ॥ 10 నుండి మ॥ 2.00 వరకు,**

ఆంధ్రా బ్యాంకు ప్రక్కన, మెదక్ రోడ్డు, సిద్ధిపేట

సెల్: 630 411 2325, 99515 53914

# పరిశోధనలపై ఆసక్తి పెంచుకోవాలి




**హ్యాండ్‌బుక్‌ను విడుదల చేస్తున్న డైరెక్టర్, అధ్యాపకులు**

**ఐసీఎస్ఎస్ఆర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఉషాకిరణ్**

సిద్దిపేటఎడ్యుకేషన్: సామాజిక సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారం చూపే దిశగా కృషి చేసేందుకు నేటితరం విద్యార్థులు, అధ్యాపకులు పరిశోధనలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్(ఐసీఎస్ఎస్ఆర్) డైరెక్టర్ ప్రొఫెసర్ ఉషాకిరణ్ అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో 'సోషల్ సైన్స్ రీసర్చ్ మెథడాలజీ విత్ స్పెషల్ రిఫరెన్స్‌టు కామర్స్' అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించనున్న వర్క్‌షాప్‌ను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై పరిశోధనలను చేయడం ద్వారా ప్రజలకు, ప్రభుత్వాలకు మేలు చేసిన వారవతామన్నారు. కళాశాలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనా పత్రాలను సమర్పించిన అధ్యాపకులు ఉండడం అభినందనీయమన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్ ప్రసాద్ మాట్లాడుతూ కళాశాల రాష్ట్రంలోనే న్యాక్ ప్రథమ స్థానంలో ఉందన్నారు. వర్క్‌షాప్ కన్వీనర్ డాక్టర్ గోపాల సుదర్శనం మాట్లాడుతూ ఇది కేవలం కామర్స్ విద్యార్థులకు మాత్రమే కాదని అందరికీ ఉపయుక్తంగా ఉంటుందన్నారు. కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం వారు రూపొందించిన స్టూడెంట్ హ్యాండ్‌బుక్‌ను విడుదల చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వర్క్‌షాప్ మొదటి విడుతలో ఉస్మానియా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్యాట్రిక్ ఆంటోని ఇంట్రడక్షన్ టు రీసెర్చ్ మెథడాలజీపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కాగా రెండో విడతలో అప్లికేషన్స్ ఆఫ్‌టూల్స్ ఫర్ డేటా అనాలసిస్ అనే అంశంపై గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హరికృష్ణ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వర్క్‌షాప్ కో కన్వీనర్ డాక్టర్ రాజు, వైస్ ప్రిన్సిపల్ హుస్సేన్,ఆయా విభాగాల కోఆర్డినేటర్లు మధుసూధన్, అయోధ్యరెడ్డి, అధ్యాపకులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 50 కళాశాలల నుంచి పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి SAKSHI TELUGU DAILY Fri, 12 November 2021
https://epaper.sakshi.com/c/64284352

# విద్యార్థుల్లో పరిశోధనాసక్తి..నూతన ఉత్తేజ శక్తి



**సిద్దిపేట నేటిధాత్రి:**స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల,సిద్దిపేటలో గురువారం కామర్స్ అండ్ బిసినెస్ మెనెజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్(ఐ.సి.ఎస్.ఎస్.ఆర్) సహకారంతో 'సోషల్ సైన్స్ రీసెర్చ్ మెథడాలజీ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు కామర్స్'అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల కార్యశాలలో భాగంగా మొదటి రోజు ప్రారంభ సమావేశం కళాశాలలోని ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.హెచ్.ప్రసాద్ మాట్లాడుతూ 'మన కళాశాల తెలంగాణ రాష్ట్రంలోనే న్యాక్ లో ప్రథమ స్థానంలో ఉందని,దీనికి కళాశాలలోని అధ్యాపకులు బోధనతో పాటు అత్యంత ఆసక్తితో పరిశోధన చేసి వాటిని జాతీయ, అంతర్జాతీయ స్థాయి కలిగిన జర్నల్స్ లో పత్రాలను ప్రచురిస్తున్నారని,అదేవిధంగా కళాశాలలో విద్యార్థులు సైతం పరిశోధన వైపు ఆసక్తి పెంపొందించే దిశగా అనేక జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సదస్సులు, కార్యశాలలను నిర్వహించడం గర్వకారణమని,డిగ్రీ విద్యార్థులలో పరిశోధనాశక్తి పెంపొందించడం కోసం కమిషనర్,సీసీఈ వారు జిజ్ఞాస లాంటి ప్రాజెక్టులను నిర్వహిస్తున్నారని దాని వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని, కళాశాలలో కామర్స్ అండ్ బిసినెస్ మేనేజ్మెంట్ విభాగం వారు నిత్యం వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందించారు.'



కార్యశాలకు కన్వీనర్ గా వ్యవహరించిన కామర్స్ అండ్ బిసినెస్ మెనేజ్మెంట్ విభాగాధిపతి డా.గోపాల సుదర్శనం మాట్లాడుతూ 'ఈ కార్యశాల కేవలం కామర్స్ వారికి మాత్రమే కాకుండా అన్ని సబ్జెక్టుల వారికి ఉపయుక్తంగా ఉంటుందని భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చిననాటికి అక్షరాస్యత తక్కువగా ఉన్న పరిస్థితుల్లో ప్రపంచ పరిశోధనల్లో భారతదేశం వాటా 1.2% గా ఉండగా ప్రస్తుతం దేశంలో అక్షరాస్యత రేటు గణనీయంగా పెరిగినప్పటికీ ప్రపంచ పరిశోధనల్లో భారతదేశం వాటా 3.5% గానే ఉండటం గమనించదగిన విషయం.ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఐ.సి.ఎస్.ఎస్.ఆర్ వారు ఆర్థిక సహకారం అందించడం వల్ల ఈ కార్యక్రమం నిర్వహించే అవకాశం లభించిందని వారికి కృతజ్ఞతలు తెలిపారు.'ఐ.సి.ఎస్.ఎస్.ఆర్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.ఉషాకిరణ్ మాట్లాడుతూ 'సమస్యను ఎవరైనా గుర్తిస్తారు అయితే పరిష్కారాన్ని కనుక్కోవడం గొప్ప విషయమని అది కేవలం పరిశోధనల ద్వారానే సాధ్యం అవుతుందని,ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్(ఐ.సి.ఎస్.ఎస్.ఆర్) ఇలాంటి పరిశోధనలు ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యశాలకు సహకారాన్ని అందించిందని,నేటి తరం విద్యార్థులు, అధ్యాపకులు సామాజిక సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారం చూపే దిశగా కృషి చేయాలని,అదేవిధంగా ప్రభుత్వ పథకాలపై పరిశోధనలు చేయడం ద్వారా ప్రజలకు,ప్రభుత్వాలకు మేలు చేసినవారవుతారని, ఒక చిన్న ఆలోచన ద్వారా శాస్త్రీయ విధానంలో ఉత్తమ పరిశోధన చేయవచ్చని,ప్రస్తుత కాలంలో కరోన నేపథ్యంలో వివిధ రంగాలపై పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందని,యూజీసీ ప్రకారం త్వరలో ఉన్నత విద్యలో బోధించాలంటే పి.హెచ్.డి తప్పనిసరి చేయనున్నారని,ఈ కళాశాలలో అధ్యాపకులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ పరిశోధన పత్రాలను ప్రచురించడం అభినందనీయమని,భవిష్యత్తు అంతా మల్టీ డిసిప్లినరీదే అని అన్నారు.ఈ సందర్భంగా కామర్స్ అండ్ బిసినెస్ మెనేజ్మెంట్ విభాగం రూపొందించిన స్టూడెంట్ హ్యాండ్ బుక్ ని విడుదల చేసారు కాగా ఇది కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణ నిలిచింది.టెక్నికల్ సెషన్-1: ఈ సెషన్లో ప్రధాన వక్తగా విచ్చేసిన ఉస్మానియా విశ్వవిద్యాలయంకి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ డా.ప్యాట్రిక్ అంటోనీ 'ఇంట్రడక్షన్ టు రీసెర్చ్ మేథడాలజీ' అనే అంశంపై మాట్లాడుతూ 'ఇతరులు గమనించనిది మీరు గమనించినట్లైతే దాని గురించి ఆలోచించి, పరిష్కారం కోసం వెతకడమే పరిశోధన అని,ఉత్తమ పరిశోధనకు కావలసిన లక్షణాలు, పరికల్పన, పరిశోధన పద్ధతులను వివరించారు.' టెక్నికల్ సెషన్-2: ఈ సెషన్లో 'అప్లికేషను ఆఫ్ టూల్స్ ఫర్ డేటా అనాలసిస్' అనే అంశంపై గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ మైక్రోబయాలజీ డా.ఎస్.హరికృష్ణ మాట్లాడుతూ 'పరిశోధనలో స్టాటిస్టికల్ టూల్స్ వినియోగించి స్టాటిస్టికల్ టెస్టులు ఎలా నిర్వహించాలో తెలిపారు.వీటి ద్వారా పరిశోధనలో డేటా ఎనాలిసిస్ సరళం అవుతుందని, పరిశోధన ఫలితాలు ఖచ్చితత్వంతో ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యశాల కో-కన్వీనర్ డా.జి.రాజు,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.కె.హుస్సేన్, ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ డా.సి.హెచ్.మధుసూదన్,పిజి కో-ఆర్డినేటర్ డా.పి.అయోధ్య రెడ్డి,కామర్స్ విభాగం అధ్యాపకులు,కళాశాల అధ్యాపకులు సిబ్బంది,రాష్ట్రంలోని వివిధ డిగ్రీ కళాశాలల నుండి 50కి పైగా అధ్యాపకులు,పరిశోధక విద్యార్థులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# Workshop Second Day Press Clippings

# విజయవంతంగా ముగిసిన కామర్స్ కార్యశాల

**సిద్దిపేట నేటిధాత్రి:**స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల,సిద్దిపేటలో శుక్రవారం కామర్స్ అండ్ బిసినెస్ మెనెజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్(ఐ.సి.ఎస్.ఎస్.ఆర్) సహకారంతో 'సోషల్ సైన్స్ రీసెర్చ్ మెథడాలజీ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు కామర్స్'అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల కార్యశాలలో భాగంగా మొదటి రోజుకు కొనసాగింపుగా రెండవ రోజు సమావేశం కళాశాలలోని కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించారు. టెక్నికల్ సెషన్-3 లో ప్రధాన వక్తగా విచ్చేసిన ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ సోషియాలజీ డా.రామ్ షేపర్డ్ బీనవేని'గుణాత్మక,పరిమాణాత్మక ఉపకరణాలు' అనే అంశంపై మాట్లాడుతూ 'పరిశోధన అనేది ఒక మహా సముద్రం.దాన్ని ఒక క్రమ పద్ధతిలో కృషి చేయడం వల్ల సులభతరం అవుతుందని సమస్యల పరిష్కారం కోసమే కాదు,నూతన జ్ఞానాన్ని, సమాచారాన్ని ప్రపంచానికి అందించడం కూడా పరిశోధనే అవుతుందని అదేవిధంగా గుణాత్మక,పరిమాణాత్మక ఉపకరణాల గురించి తెలిపుతూ అబ్జర్వేషన్, కేస్ స్టడీ,నరేటివ్ అనాలసిస్ వంటి 30కి పైగా పద్ధతుల గురించి సుదీర్ఘంగా వివరించారు.' టెక్నికల్ సెషన్-4 లో ప్రధాన వక్తగా విచ్చేసిన గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నిజామాబాద్ కి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కామర్స్ డా.ఎస్.జ్యోతి 'డేటా కలెక్షన్ మెథడ్స్'అనే అంశంపై మాట్లాడుతూ 'డేటా కలెక్షన్ లో ప్రధానంగా రెండు రకాలుంటాయని,ప్రైమరీ డేటా,సెకండరీ డేటా గురించి క్లుప్తంగా చెబుతూ డేటా కలెక్షన్ సోర్సెస్ గురించి తెలుపుతూ షెడ్యూల్ కి క్వశ్చనేయిర్ కి ఉన్న తేడాలు తెలిపారు. క్వశ్చనేయిర్ లో పలు నమూనాలు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.'టెక్నికల్ సెషన్-5 లో ప్రధాన వక్తగా విచ్చేసిన ఎస్.ఆర్.ఆర్ ఆర్ట్స్ %ఐ% సైన్స్ కళాశాల, కరీంనగర్ కి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కామర్స్ డా.ఏ.సతీష్ కుమార్ 'రీసెర్చ్ ప్రపోసల్ ప్రిపరేషన్'అనే అంశంపై మాట్లాడుతూ 'విద్యార్థులు పరిశోధన అంశాన్ని ఎలా నిర్ణయించుకోవాలి అనే విషయాన్ని వివరించారు. రీసెర్చ్ ప్రపోసల్ గురించి చెబుతూ శీర్షిక, ఎంచుకున్న అంశం గురించిన పరిచయం, సాహిత్య సమీక్ష, మెథడాలజీ, అధ్యాయీకరణ,వ్యాయ సూచీలను రూపొందించడంలో శాస్త్రీయమైన పద్ధతిని అవలభించాలని తెలిపారు.ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన విశ్రాంత అర్థశాస్త్ర ప్రొఫెసర్ బి.శివా రెడ్డి మాట్లాడుతూ, 1972 బి75 లో ఈ కళాశాలలో చదివిన విద్యార్థినని,చదు వుతున్న సమయంలో తెలంగాణ ఉద్యమం జరుగడం వల్ల విద్యారంగం కొంత వరకు నష్టపోయినప్పటికీ రెండవ స్థానంలో ఉండడం సంతోష కరమైన విషయమని పరిశోధన మెథడాలజీ' కార్యశాల విద్యాభివృద్ధికి ఎంతగానో తోడ్పుతుందని,శ్రీ శ్రీ కాదేదీ కవిత కనర్హం అన్నారు కాదేదీ పరిశోధనకనర్హం అంటూ పరిశోధక విద్యార్థులను ఉత్తేజ పరిచారు.అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ' 'పరిశోధన దిశగా ప్రోత్సాహాన్ని అందించే, ఉపయోగ కరమైన కార్యశాల నిర్వహించినందుకు కామర్స్ విభాగానికి అభినందలను తెలుపుతూ, కాలంతో పాటు పరిశోధన విధానంలో




అనేక మార్పులు జరిగాయని, అన్నారు.కార్యశాలకు కన్వీనర్ గా వ్యవహరించిన కామర్స్ అండ్ బిసినెస్ మేనేజ్మెంట్ విభాగాధిపతి డా.గోపాల సుదర్శనం మాట్లాడుతూ 'గతంలో కోవిడ్ పరిస్థితుల వల్ల ఆన్లైన్ లో సమావేశాలు నిర్వహించామని, ప్రస్తుతం కోవిడ్ తగ్గుముఖం పట్టిన ఈ తరుణంలో కోవిడ్ జాగ్రత్తలు పాటిస్తూ భౌతికంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందని, కార్యశాలలో మొత్తంగా 5టెక్నికల్ సెషన్ లు విజయవంతంగా ముగిసాయని పలు విశేషాలను సంక్షిప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యశాల కో-కన్వీనర్ డా.జి.రాజు,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.కె.హుస్సేన్, ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ డా.సి.హెచ్.మధుసూదన్,పిజి కో-ఆర్డినేటర్ డా.పి.అయోధ్య రెడ్డి,డా.సయ్యద్ అబ్రారుల్ హాక్,శ్యామ్ సుందర్,కామర్స్ విభాగం అధ్యాపకులు, కళాశాల అధ్యాపకులు సిబ్బంది,రాష్ట్రంలోని వివిధ డిగ్రీ కళాశాలల నుండి 50కి పైగా అధ్యాపకులు,పరిశోధక విద్యార్థులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

# పరిశోధన ఒక మహా సముద్రం

- ఓయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ సోషియాలజీ డా.రామ్ షేపర్డ్ బీనవేని
- విజయవంతంగా కామర్స్ కార్యశాల ముగింపు

నవతెలంగాణ - సిద్దిపేట

పరిశోధన అనేది ఒక మహా సముద్రమనీ, దాన్ని ఒక క్రమ పద్ధతిలో చేయడం వల్ల సులభతరం అవుతుందని ఓయూఅసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ సోషియాలజీ డా.రామ్ షేపర్డ్ బీనవేని అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కామర్స్ అండ్ బిజినెస్ మెనెజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్(ఐ.సి.ఎస్.ఎస్.ఆర్) సహకారంతో 'సోషల్ సైన్స్ రీసెర్చ్ మెథడాలజీ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు కామర్స్'అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల కార్యశాలలో భాగంగా రెండోరోజూ' గుణాత్మక, పరిమాణాత్మక ఉపకరణాలు' అంశంపై ఆయన మాటాడారు. సమస్యల పరిష్కారం కోసమే కాదు, నూతన జ్ఞానాన్ని, సమాచారాన్ని ప్రపంచానికి అందించడం కూడా పరిశోధనే అవుతుందనీ అన్నారు. గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కామర్స్ డా.ఎస్. జ్యోతి 'డేటా కలెక్షన్ మెథడ్స్' అనే అంశంపై మాట్లాడారు. ఎస్.ఆర్.ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కామర్స్ డా.ఏ.సతీష్ కుమార్ 'రీసెర్చ్ ప్రపోసల్ ప్రిపరేషన్' అంశంపై మాట్లాడారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన విశ్రాంత అర్థశాస్త్ర ప్రొఫెసర్ బి.శివా రెడ్డి మాట్లాడుతూ, 1972 -75లో ఈ కళాశాలలో చదివిన విద్యార్థినని, చదువుతున్న సమయంలో తెలంగాణ ఉద్యమం జరగడం వల్ల విద్యారంగం కొంత వరకు నష్టపోయినప్పటికీ రెండవ స్థానంలో ఉండడం సంతోష కరమైన విషయమని అన్నారు. 'పరిశోధన మెథడాలజీ' కార్యశాల విద్యాభివృద్ధికి ఎంతగానో తోడ్పుతుందని తెలిపారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, వివిధ కళాశాలల అధ్యాపకులు గోపాల సుదర్శనం, రాజు, హుస్సేన్, మధుసూదన్, అయోధ్య రెడ్డి, సయ్యద్ అబ్రారుల్ హక్, శ్యామ్ సుందర్ విద్యార్థులు పాల్గొన్నారు.




నవతెలంగాణ Sat, 13 November 2021
https://epaper.navatelangana.com/c/64305683

# విజయవంతంగా ముగిసిన కామర్స్ కార్యశాల

సిద్దిపేట ప్రతినిధి, నవంబర్ 12 (ప్రభ న్యూస్) : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సిద్ది పేటలో శుక్రవారం కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఇండి



సమావేశంలో మాట్లాడుతున్న నిర్వాహకులు

యన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్(ఐసీఎస్ఎస్ఆర్) సహకారంతో సోషల్ సైన్స్ రీసర్చ్ మెథడాలజీ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు కామర్స్ అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల కార్యశాలలో భాగంగా మెదటి రోజుకు కొనసాగింపుగా రెండవ రోజు సమావేశం కళాశాలలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యశాల కో-కన్వీనర్ డా.జి రాజు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.కె హుస్సేన్, ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ డా.సెహెచ్ మధుసూదన్, పీజీ కో-ఆర్డినేటర్ డా.పి అయోధ్య రెడ్డి, డా. సయ్యద్ అశ్రారుల్ హక్, శ్యామ్ సుందర్, కామర్స్ విభాగం అధ్యాపకులు, కళాశాల అధ్యాపకులు సిబ్బంది, రాష్ట్రంలోని వివిధ డిగ్రీ కళాశాలల నుండి 50 కి పైగా అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెదక్ ఆంధ్రప్రభ Sat, 13 November 2021
https://epaper.prabhanews.com/c/64306627

ఈనాడు
epaper.eenadu.net

## 'క్రమపద్ధతిలో పరిశోధన సాగాలి'

సిద్దిపేట టౌన్, న్యూస్‌టుడే: పరిశోధన ఒక సముద్రమని, క్రమ పద్ధతిలో ముందుకు సాగితే సులభమని ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన సహాయక ఆచార్యులు డా. రామ్‌షెపర్డ్, విశ్రాంత అర్థశాస్త్ర ఆచార్యులు శివారెడ్డి అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ - బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐసీఎస్ఎస్ఆర్) సహకారంతో 'సామాజిక, వాణిజ్య శాస్త్రాల పరిశోధనా పద్ధతులు - అవలంబించే విధానాలు' అన్న అంశంపై నిర్వహించిన రెండు రోజుల కార్యశాల శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడారు. 'గుణాత్మక, పరిమాణాత్మక ఉపకరణాలు' అంశంపై వివరించారు. జ్ఞానం, సమాచారం ప్రపంచానికి అందించడం కూడా పరిశోధనే అవుతుందన్నారు. నిజామాబాద్‌కు చెందిన సహాయక ఆచార్యురాలు జ్యోతి 'డాటా కలెక్షన్ మెథడ్స్'పై, కరీంనగర్ నుంచి సహాయక ఆచార్యుడు సతీశ్‌కుమార్ 'రీసెర్చ్ ప్రపోసల్ ప్రిపరేషన్'పై ప్రసంగించారు. ప్రిన్సిపల్ డా. ప్రసాద్, విభాగాధిపతి డా. గోపాలసుదర్శనం కార్యశాల విశేషాలను తెలిపారు. నిర్వాహకులు, కళాశాలకు చెందిన వివిధ విభాగాల ప్రతినిధులు రాజు, హుస్సేన్, వివిధ డిగ్రీ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

Date : 13/11/2021 EditionName : TELANGANA ( SIDDIPET ) PageNo : 03

# Research is an ocean. : Assistant Professor of Sociology Dr. Ram Shepard Beenaveni '

**Siddipet, November 12 (Bharat Samachar)**" Research is an ocean. : Assistant Professor of Sociology Dr. Ram Shepard Beenaveni 'said" Successfully concluded Commerce Workshop on 'Social Science Research Methodology with Special Reference to Commerce' organized by the Indian Council of Social Science Research (ICSSR) under the auspices of the Department of Commerce and Business Management at Siddipet on Friday The second day meeting was held in the conference hall of the college as a continuation of the first day as part of the days workshop." Dr. Ram Shepard Beenawei, Assistant Professor of Sociology, Osmania University, who was the keynote speaker at Technical Session-3, spoke on the topic of 'Qualitative and Quantitative Tools':' Research is an ocean. It is facilitated by working in a systematic manner. Research is not only about solving problems, but also about imparting new knowledge and information to the world." Dr. N. Jyoti, Assistant Professor of Commerce, Giriraj Government Degree College, Nizamabad, who was the




keynote speaker at Technical Session-4, spoke on 'Data Collection Methods'. Referring to the collection sources, he said there were differences in the schedule to the questionnaire. Many of the patterns in the questionnaire are explained through a power point presentation. '" Dr. A. Satish Kumar, Assistant Professor of Commerce, SRR Arts & Science College, Karimnagar, who was the keynote speaker at Technical Session-5, spoke on 'Research Proposal Preparation' and explained how students should decide on a research topic. Speaking about the research proposal, he said that a scientific approach should be adopted in formulating the title, introduction to the selected topic, literary review, methodology, pedagogy and oral indexes. '" B. Shiva Reddy, Professor of Economics, Osmania University, who was the Chief Guest at the Closing Ceremony, said that he was a student of the college in 1972-75 and was happy to be in second place despite the fact that the Telangana movement was somewhat damaged by the Telangana movement at the time of its inception. Sri Sri Kadedi Kavitha Kanarham said that Kadedi is worth researching and excited the research students." The Principal of the College who presided over the function said, "Congratulations to the Department of Commerce for conducting a useful workshop that encourages research and many changes have taken place in the research process over time."" Dr. Gopala Sudarshan, Head, Department of Commerce and Business Management, who acted as the Convenor for the workshop, said, "We have conducted meetings online in the past due to the Kovid situation. Explained." Workshop Co-Convenor Dr. G. Raju, College Vice Principal Dr. K. Hussain, IQAC Co-ordinator Dr. CH Madhusudan, PG Coordinator Dr. P. Ayodhya Reddy, Dr. Syed Ashraul Haq, Shyam Sunder, Commerce Department faculty, college faculty staff, more than 50 faculty, research students and students from various degree colleges across the state participated.

PRESS MEDIA ENGLISH DAILY HYDERABA

# విజయవంతంగా ముగిసిన కామర్స్ కార్యశాల








# INVITATION

Department of Commerce and Business Management, Government Degree College Siddipet (Autonomous), Siddipet- District, Telangana is delighted to invite all Scholars, Teachers and Students of Higher Education to a

## TWO-DAY WORKSHOP ON

## "Social Science Research Methodology with Special Reference to Commerce"

**On 11th and 12th November, 2021**

Registration fee Rs. 200.
Google Pay: 9440254248

It is **OFFLINE** Workshop

**Sponsored by**

**INDIAN COUNCIL OF SOCIAL SCIENCE RESEARCH- SOUTHERN REGIONAL CENTRE (ICSSR-SRC) - HYD**

**Chief Guest**



Sri.T.Harish Rao
Hon'ble Minister
For Finance T.S

**Keynote Speaker**



Prof.V.Usha Kiran
Honorary Director
ICSSR-SRC, Hyd.

**President**



Dr.Ch.Prasad
Principal
Workshop Chairperson

**Convenor**



Dr.G.Sudarshanam
Asst. Prof of Commerce
Workshop Convenor.

**Valedictory Speaker**



Prof. B Shiva Reddy
Retired Prof of Eco
O.U-Hyd

## TECHNICAL SESSIONS SPEAKERS

**Technical Session-1**



Dr. Patrick Anthony
Asso Prof of Commerce.
Osmania University-Hyd.

**Technical Session-2**



Dr. N. Harikrishna
Asst. Prof of Microbiology
GDC-Gajwel (M)

**Technical Session-3**



Dr. Ram Shepherd Beenaveni
Asst. Prof of Sociology
Osmania University- Hyd

**Technical Session-4**



Dr. N. Jyothi
Asst. Prof of Commerce
G.G.College (A)-NZBD

**Technical Session-5**



Dr. A Sathish Kumar
Asst. Prof of Commerce
SRR Karimnagar

For Further Details: 9989450086, 8309570024, 9908288863, 9030422042, 9440254248, 9492214988, 9491725195